

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 10- 04 - 2025

4 పేజీలు




# అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఏపీ సరైన వేదిక

- ముంబయిలో జరుగుతున్న దక్షిణాసియా 20వ హెూటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో జాతీయ,అంతార్జాతీయ హెటల్స్, ట్రావెల్స్ ప్రతినిధులతో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు..
- ఏపీకి రమ్మని ఆహ్వానాలు

**ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ**





విజయవాడ ఏప్రిల్ 9 మనం బ్యూరో ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హెూటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 8-10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హెూటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హెూటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హెూటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హెూటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హెూటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హెూటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

# కాపు కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి సుబ్బారాయుడు




పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి:ఏపీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తాడేపల్లి కాపు కార్పొరేషన్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఉత్తర్వులు కార్పొరేషన్ ఎండి అందజేశారు. కులం ముద్ర పడిపోతుందనే కారణంగా కొంతకాలం పాటు ప్రమాణస్వీకారం చేయకుండా కొత్తపల్లి వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకే ఈ పదవి చేపట్టడం జరిగిందని తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక నాయకులు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి కి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాపు కార్పొరేషన్ అమలు చేసే ఆర్థిక సహాయ సహకారాల పథకాలను, చంద్రన్న స్వయం ఉపాధి గ్రూప్, ఎం ఎస్ ఎం ఈ, స్కిల్ డెవలప్మెంట్, సివిల్ సర్వీస్ గ్రూప్స్, విదేశీ విద్యా దీవెన పథకం అమలు చేయడం కోసం, కాపు భవనాల త్వరితగతిని పూర్తి చేయడం కోసం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కొత్తపల్లి తెలిపినట్లు స్థానిక నాయకులు వివరించారు.

# జిల్లాలో ముగిసిన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం



పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం క్యాంపు ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు ఏడు రోజుల పాటు బిషప్ అజరయ్య హైస్కూల్, విజయవాడ నందు జరిగింది. ఈ రోజుతో క్యాంపు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న ఉపాధ్యాయులు అందరికీ హృదయపూర్వక అభినందనలు.. యూవీ సుబ్బారావు, జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ముఖ్యం




రాజమండ్రి ఏప్రిల్ 9 మనం బ్యూరో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధత కలిగిన బాధ్యతల్ని నిర్వహించాలని, ఆయా వర్గాల వారికి అవగాహనా కల్పించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలు మరియు అణగారిన మరియు వెనుకబడిన వారి ప్రయోజనాల కోసం చట్టపరమైన మరియు సామాజిక సాధికారత పథకాలపై సమన్వయ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమలు చేయవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని నిరుపేదలకు అందే విధంగా వారిని చైతన్యవంతం చేయాలని అన్నారు. ఎవరు కూడా నిరుపేదలుగా ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వెనుకబడిన, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, నిరుపేదలను వంటి 7 క్యాటగిరీలు గా విభజించి ఒక్కొక్క క్యాటగిరీలో అనగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు కు చెందిన కులాల వారికి ఐదు రకాల ప్రభుత్వ పథకాలను, దివ్యాంగులకు కొన్ని, మహిళలకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టి వాటి యొక్క ప్రయోజనాలను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని గంధం సునీత స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది అందరూ ఈ పథకాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించిన నాడే ఆశించిన సత్ఫలితాలు వస్తాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలపై వర్క్ షాప్ నిర్వహించి వారికి పథకాల పట్ల అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంగన్వాడి వర్కర్స్ తో మమేకమై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా లోని వివిధ సమన్వయ శాఖల ప్రభుత్వ శాఖల అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాజమహేంద్రవరం శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ ఏ గాయత్రి దేవి, డీ ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి, లీగల్ ఎయిడ్ డిప్యూటీ చీఫ్ పీఎంఆర్ ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, ఇతర శాఖల అధికారులు ఎమ్ సుబ్బారావు, పివిడి ప్రసాద్, యు. రాజు , జాబిన , ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సగటు వేతనం రూ. 307 వచ్చేలా చూడాలి



- 2025-26లో 80 లక్షల ఉపాధి హామీ పనిదినాలు లక్ష్యం
- పథకం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేలా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ ఏప్రిల్ 9 మనం ప్రతినిధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, సగటు దినసరి వేతనం రూ. 307 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డ్వామా అధికారులతో కలిసి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. 2025-26కు గాను జిల్లాలో 80 లక్షల పనిదినాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతేడాది గణాంకాల ఆధారంగా ఈ ఏడాది మండలాలు, రోజుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు 2,737 పంట కుంటల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా, 69 కుంటల నిర్మాణం 100 శాతం పూర్తయిందని, మరో 1,029 పంట కుంటలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పంట కుంటలపై సచివాలయం స్థాయిలోని వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వేసవిలో పశువులతో పాటు గొర్రెలు, మేకలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. పశు సంవర్ధక శాఖ 277 తొట్టెల పనులను గుర్తించి, పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన వాటికి సంబంధించిన పరిపాలనా అనుమతుల ప్రక్రియ ఈ నెల 12 నాటికి పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగుకు 2025-26లో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 20 ఎకరాలను గుర్తించాలని, జిల్లా లక్ష్యం 4,000 ఎకరాలుగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందాలి

ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి

డీవీఎంసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు





విజయవాడ ఏప్రిల్ 9 మనం ప్రతినిధి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం-జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు కూడా క్రమంతప్పకుండా జరిగేలా ఆర్‌డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు వివరించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ మూడు దుకాణాలు స్పెషల్





- పటమట రైతు బజార్లో
- నెంబరింగ్ విధానంలో అక్రమాలు....
- ఆ మూడు జోలికి వెళ్తే ఇక మూడిందేనా..?

విజయవాడ ఏప్రిల్ 9 (మనం ప్రతినిధి) రైతు బజార్లో అందరికీ ఒకే రూల్ ఉంటుందని అధికారులు చెబుతూ ఉంటారు... విజయవాడ పడమట రైతు బజారులో మాత్రం నెంబరింగ్ విధానం అవలంబించే తీరులో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. అందరికీ విధిగా నెంబరింగ్ విధానం వేసి అటూ ఇటూ దుకాణాలు మారుతూ ఉంటాయి కానీ మూడు దుకాణాలకు మాత్రం నెంబరింగ్ విధానం ఉండదు . ఎప్పుడు చూసినా ఒకే చోట ఒకే ప్రాంతంలో మూడు దుకాణాలు కొనసాగుతున్న తీరుపై ఇక్కడ కొనుగోలు చేసేందుకు వెళ్లిన వినియోగదారులకు అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతూనే వస్తున్నాయి.. ఈ మూడు దుకాణాలకు నెంబర్ విధానం వేసి దుకాణాలు మారిస్తే అధికారులకు మూడినట్టేనా.. పడమట రైతు బజార్ రూల్స్ అన్ని తమ ఆధీనంలో ఉంటాయని ఈ మూడు దుకాణదారులు చెబుతున్న తీరు నిజమేనా అని వినియోగదారులు వాపోతున్నారు. రైతు బజారులో అందరికీ ఒకే విధంగా ఉండవలసిన నిబంధనలు మాత్రం ఇక్కడ ఈ మూడు దుకాణదారులకి వర్తించవా.. పడమట రైతు బజారులో జరుగుతున్న అక్రమాలపై త్వరలోనే ఏసీబీ అధికారులకు తెలియజేయనున్న వినియోగదారులు. పడమట రైతు బజార్లో ఎన్నెన్ని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి, ఏ విధంగా చేతులు మారుతున్నాయి అనే విషయాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారయా.ఈ పద్ధతి ఇదే విధంగా కొనసాగుతుందా లేక అనేది వేచి చూడాలి.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం







### ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం.. జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

విజయవాడ ఏప్రిల్ 9 మనం బ్యూరో జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి ప్రభుత్వ లక్ష్యాలు నేరవేర్చాడంలో భాగస్వామ్యులము అవుదామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు. ఏపిఎన్జివో అసోసియేషన్ ఎన్టిఆర్ జిల్లా విజయవాడ నగర కార్యవర్గ సభ్యులు బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. సత్యానారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్‌లకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైనదన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగులు పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. అనంతరం నూతర కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సత్కరించి అభినందనలు తెలిపారు.ఏపిఎన్జివో ఎన్టిఆర్ జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడంలో వినూత్నశ్కెలిని అవలంభిస్తూ రాష్ట్రంలోనే ఎన్టిఆర్ జిల్లాను మార్గదర్శకంగా నిలిపేందుకు కృషి చేస్తున్న జిల్లా యాంత్రాంగానికి అన్ని విధాలుగా సహకరించేందుకు ఉద్యోగులు సిద్దంగా ఉంటారన్నారు. ప్రజా కలెక్టర్‌గా సామాన్య ప్రజల సమస్యలను ఓర్పుగా విని, స్వయంగా పరిష్కార మార్గాన్ని చూపుతూ కింది స్థాయి అధికారులకు సూచించి పరిష్కరిస్తున్న తీరు ఆయా వర్గాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఉద్యోగులను వెన్ను తట్టి ప్రోత్సహించడం ఉద్యోగులు మరింత ఉత్సహాంగా పనిచేయుటకు దోహదపడుతుందన్నారు. ప్రజలకు సేవలందించడంలో జిల్లాకు చెందిన ఉద్యోగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ద్కెనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకిత భావంతో సేవలు అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్‌ని మార్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, జల్లా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, జి.రామకృష్ణ, బివి రమణ, వి. నాగార్జున నగర కార్యవర్గ సభ్యులు కె. శివలీల, సివిఆర్ ప్రసాద్, ఎస్‌కె నజీర్ ఉద్దీన్, యం. శ్రీనివాసరావు, కాశీమ్ సాహేబ్, రాంబాబు, విజయశ్రీ, జి. వరప్రసాద్, టి.విద్యాసాగర్, కేశర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో పట్టణ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్, వైస్ చైర్మన్ హాఫీ జున్నేసా ,





జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మనం న్యూస్ బుధవారం నిర్వహించిన ప్రజా దర్బారులో పట్టణంలోని పలు సమస్యలపై పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేత హాఫీ జున్నీసా ఫిరోజ్ ఖాన్ లు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు వినతి పత్రాలను అందించారు. పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టెంమనోహర్ అందించిన వినతి పత్రంలో జగ్గయ్యపేట ఊర చెరువును గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తూ నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో పేట ప్రజలకు ఒక ట్యాంక్ బండ్ లా తీర్చిదిద్దాలన్నారు. ఎర్ర కాలువ మరియు యాపల వాగులను ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్య మరియు వరద నష్టాలకు గురికాకుండా చూడాలన్నారు .వీటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటి రూపాయలతో హైవే బస్టాండ్ ని నిర్మించారని దాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. పట్టణంలో మంచినీటి పైపులైన్ల లీకేజీలను నివారించి పూర్తిస్థాయిలో వార్డులకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పట్టణ ప్రజలకు ప్రాణ సమస్యగా మారిన వీధిలోని కుక్కలను నియంత్రించాలని కోరారు బలు సు పాడు రోడ్డులోని బిఆర్ అంబేద్కర్ మహిళా రెసిడెన్షియల్ హై స్కూల్ నుంచి జగనన్న కాలనీ ఎల్పీ వన్ వరకు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని వట్టెం మనోహర్ కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీ జున్నేసా ఫిరోజ్ ఖాన్ తన వినతి పత్రంలో 17వ వార్డులో లో వోల్టేజి సమస్యతో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కరెంట్ స్తంభాలను మార్చి సమస్య పరిష్కరించాలన్నారు.అలానే బీసీ కమ్యూనిటీ హాలు మరమత్తులను నిర్వహించాలని కోరారు. పట్టణంలో తీవ్రంగా దోమల బెడద ఉందని దాన్ని నివారణకు చర్యలు చేపట్టాలని అలానే పట్టణంలోని పలు వార్డులలో పలు సమస్యలను వైస్ చైర్మన్ హా ఫీ జున్నేసా ప్రజా దర్బార్లో వినతి పత్రాన్ని అందించారు.

### ప్రజా దర్బారు లో సమస్యల వెల్లువ

పట్టణంలో నిర్వహించిన ప్రజాదర్బా ర్ లో పెద్ద సంఖ్యలో సమస్యలను వినతి పత్రాల ద్వారా అందించారు. సామాజికవేత్త మెటి కలశ్రీనివాసరావు అందించిన వినతి పత్రంలో గత ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను కళాశాలలను తీసివేశారని దీనివల్ల పేద విద్యార్థులు చదువు కోసం ఇబ్బందులు పడుతున్నారని తీసివేసిన ఎయిడెడ్ పాఠశాలను కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. అలానే తుఫాను కారణంగా ముక్త్యాల రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద గల పద్మశాలి వడ్డెర ముదిరాజ్ రజక కులాలకు చెందిన స్మశాన వాటికలు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి పాడైపోయిన బిసి కమ్యూనిటీలకు సంబంధించిన స్మశాన వాటిక లను పునరుద్ధరించాలని వినతిపత్రంలో కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ప్రజా పంపిణీ రేషన్ షాపుల ద్వారా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ రేషన్ డీలర్స్ నేతలు తాటి రామారావు అన్నే పాక ప్రకాశరావు పాపినేని శ్రీనివాసరావులు కోరారు. అలానే ఎన్జీవో కాలనీకి రిజిస్ట్రేషన్ రోడ్డు తాగునీరు అందించాలని సర్వే నెంబర్ 158 రిజిస్ట్రేషన్ లను నిలుపు చేశారని రిజిస్ట్రేషన్ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఎన్జీవో కాలనీవాసులు బి శ్రీనివాసరావు డి సత్యనారాయణ షేక్ హాఫీజ్ అల్లా ఎం శ్రీనివాసరావు వినతిపత్రం సమర్పించారు.

# చిన్నజగ్గంపేటలోయదేచ్చగానాటుసారా అమ్మకాలు, పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు



గొల్లప్రోలు ఏప్రిల్ 9 మనం న్యూస్ గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేటశివారుకోడిమాంసందుకాణం లోయదేచ్ఛగానాటుసారావిక్రయాలు జోరు అందుకున్నాయని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు అక్రమ నాటు సారావిక్రయాలను నిరోధించాల్సిన రెవెన్యూ ఎక్సైజ్ పోలీస్ అధికారులు మామూలుగా మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి అక్కడే చిన్న జగ్గంపేట సచివాలయం ఉన్నప్పటికీ చిన్న జగ్గంపేట పంచాయతీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు చిన్న జగ్గంపేటలో నాటు సారా ఏరులై పారుతుంటే అక్రమ నాటు సారావిక్రయాలనునిలుపుదల చేయవల సిన బాధ్యత గల అధికారులు చిన్న జగ్గంపేట ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడంతో గ్రామ శివారు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి స్థలంలో యదేచ్ఛగా నాటు సారా అక్రమ విక్రయాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి చిన్నజగ్గంపేటలో ఇటువంటి అసంగీక కార్యకలాపాలు చట్ట వ్యతిరేక విధానాలు అవలంబించిన అదేమిటి అని ప్రశ్నిస్తే అక్కడ కొంతమంది తిరుగుబాటు చేస్తూ తిక్క బలాన్ని ప్రదర్శిస్తారు నిత్యం మద్యం మత్తులో ఉంటూ అధికారులు ఏంటో పోరులు ఏంటో తెలియకుండా వ్యవహరిస్తారు చిన్న జగ్గంపేట కేంద్రంగా నాటు సారా విక్రయాలతో పాటు సారా తయారీ కేంద్రాలుకూడాపుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇటీవల 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం కొంతమంది మాజీ శాసనసభ్యులు పేరు చెబుతూ చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే అక్రమాలనునిరోధించాల్సినయంత్రాంగం ఆ రాజకీయనేతఒత్తుళ్లకు బెంబేలెక్కిపో తున్నారు అదునుగా ఎంచుకున్న కొంతమంది కార్యకర్తలు ఇలాంటి చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నార ని, చిన్న జగ్గం ేట ప్రజా ప్రతినిధి ఆరోపిస్తున్నారు ఇకనైనా సంబంధిత ఎక్సైజ్ పోలీసు అధికారులు గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేటలో యదేచ్ఛగా సాగుతున్న అక్రమ నాటు సారా అమ్మకాలపై దృష్టి నిలపాలని చిన్న జగ్గంపేట మహిళలు విద్యార్థులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు..

# జగ్గంపేట మండలం లో పల్లె పండగలుపలు గ్రామ్మల్లో సిమెంటు రోడ్లు ప్రారంభించిన నెహ్రూ.



జగ్గంపేట ఏప్రిల్ 9: మనం న్యూస్. జగ్గంపేట మండలం రాజపూడి, గోవిందపురం, వెంగయమ్మపురం, మల్లిసాల గ్రామలలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై 90 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ముందుగా రాజప్పుడి లో నిర్మించిన గోకులం షెడ్డు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ క్షుటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే 25 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో మొదటి విడతగా మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని 70 కోట్ల నిధులతో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అదేవిధంగా నియోజకవర్గం లోని బీటీ రోడ్లు కూడా నిర్మాణం జరుగుతున్నాయని రెండో సంవత్సరంలో సిమెంట్ డ్రైన్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజపూడి 20 లక్షలు, గోవిందపురం 20 లక్షలు, వెంగయమ్మపురం 20 లక్షలు, మల్లిసాల 30 లక్షల రూపాయలతో ఈరోజు సిమెంట్ రోడ్లు పూర్తిచేసుకుని ప్రారంభించుకుంటున్నామని అన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పెన్షన్లు పెంచామని, ఉచిత సిలిండర్ అందిస్తున్నామని, అదేవిధంగా గ్రామీణ రోడ్లు తారు రోడ్లుగా వేయడం జరుగుతుంది. తిమ్మాపురం నుంచి సింగరమ్మ చింతవరకు 8 కోట్ల 25 లక్షలతో రోడ్డు పనులు తొందరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఉంగరాల రాము, రేఖబుల్లి రాజు, సర్పంచులు బుసాల విష్ణు, ఉప్పలపాటి బుల్లబ్బు, కమ్మిల వెంకటేశ్వరరావు, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, పైడిపాలసూరిబాబు,ఎర్రబాబు వల్లెపు అన్నవరం, కమ్మిల దుర్గాప్రసాద్, పైడిపాల సత్తిబాబు, పంచాయతీరాజ్ డిఇ ఉమాశంకర్, జే ఈ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్అధిక సంఖ్యలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట లో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### పెంచిన ధరలను తగ్గించాలంటే రోడ్డుపై కట్టెలతోవంట చేస్తూనిరసన



జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మనం న్యూస్గ్యాస్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్‌లపై 2 రూపాయలు ధరలు పెంచడంపై జగ్గయ్యపేట మండల, పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గ్యాస్ బండ పై కట్టెలు పెట్టి వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై పెను బారాలు మోపుతుందన్నారు. గ్యాస్ బండపై ఎన్నడూ లేని విధంగా 50 రూపాయలు పెంచడం, డీజిల్, పెట్రోల్ పై 2 రూపాయల పెంచడం మరీ దారుణం అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒకపక్క క్రూడ్ ఆయిల్ బేరెల్ ధరలు తగ్గుతుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం వీటి ధరల పెంచడం ఏంటని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, కరెంటు చార్జీలు పెరగటంతోనే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని మరో ప్రక్క గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ప్రజల పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల నాగశేషు, వివి రాంప్రసాద్, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, షేక్ మీరా సాహెబ్, భూశమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు.





మైలవరం ఏప్రిల్ 09 మనం న్యూస్:లంక లితీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుని కార్యాల యంలో, పంచాయతీ సర్కిల్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి తెలుగు యువత అధ్యక్షుని ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందినశ్రీనివాస్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం

### అందజేసిన జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మనం న్యూస్ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కార్యాలయంలో వ్యక్తిగత సిబ్బందిగా పనిచేసిన జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పెగళ్ళపాటి శ్రీనివాస్(సీఎంఆర్ఎఫ్ శ్రీనివాస్) కొంత కాలం క్రితం ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో వారి కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందులను గ్రహించి, సామినేని ఉదయభాను తన స్వంత నిధులు రూ.లక్ష రూపాయలను శ్రీనివాస కుటుంబ సభ్యులకు బుధవారం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో శ్రీనివాస్ తండ్రి పెగళ్ళపాటి మోహనారావుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తమ కుటుంబానికి అండగా నిలిచినఉదయభాను కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ శ్రీనివాస్ చాలా మంచి వ్యక్తి అని, కార్యాలయం నందు నిబద్ధతతో, అందరితో కలిసిపోయి పనిచేసేవాడని తెలిపారు. చిన్న వయస్సులో అతని ఆకస్మిక మరణం దురదృష్టకరం, వారి కుటుంబ సభ్యులకు అతని మరణం తీరని లోటని ఈ సందర్భంగా అన్నారు. బిఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదిఈశ్వరప్రగడ వెంకట జగన్నాథ రావు , కీసర రాంబాబు , కె శ్రీనివాసరావు , అడ్వకేట్ సామినేని రాము , తదితరులు పాల్గొన్నారు.

## ఏసీ విభాగంలో పరిశ్రమ వృద్ధిని అధిగమించిన సామ్‌సంగ్



గాంధీనగర్ ఏప్రిల్ 9 మనం న్యూస్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, జనవరి, మార్చి నెలల మధ్య ఎయిర్ కండిషనర్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగాయని, ఇది పరిశ్రమ వృద్ధి 20-25 శాతం కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. పరిశ్రమలో అత్యుత్తమంగా ఉన్న వృద్ధి భారతదేశంలో క్యాలెండర్ సంవత్సరం మొదటి త్రైమాసికంలో సామ్‌సంగ్ 10 శాతం మార్కెట్ వాటాను పొందడంలో సహాయపడింది. పరిశ్రమలో వృద్ధికి తాము నాయకత్వం వహించబోతున్నామని, మెరుగైన వృద్ధితో తమకు మంచి మార్కెట్ వాటా కూడా ఉంటుందని విశ్వసిస్తున్నామని సామ్‌సంగ్ డిజిటల్ ఉపకరణాల వ్యాపారం వైస్ ప్రెసిడెంట్ ఘుఫ్రాన్ ఆలం అన్నారు.

## అగంతకులు కుట్రలో భాగం చలసాని ఆంజనేయులు పై ఆరోపణలు

### పోలీస్ స్టేషన్ లోసొసైటీ అధ్యక్షుల పిర్యాదు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 9. మనం న్యూస్హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వివిధ సంఘ అధ్యక్షులు బుదవారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. . కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డైయిరి)కి చైర్మన్ గా చలసాని ఆంజనేయులు విజయ డైయిరిని పూర్తినిబద్ధతతో నడుపుతూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ కృష్ణామిల్క్ యూనియన్ ను విజయపథం లో నడిపిస్తున్న ఈ తరుణంలో కొంతమంది వ్యక్తులు అనగా కొడాలి ప్రమీల అనే పేరుతో గుర్తు తెలియని మహిళ తో చైర్మన్ చలసానిపై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ 9 నిముషాల వీడియోను మీడియా లో రిలీజ్ చేసారు, అంతేకాక కొంతమంది పాలకవర్గ సభ్యులను మరియు ఉద్యోగులను కూడా అందులో యిరికించి, వారు స్త్రీలను అగౌరవ పరిచినట్లుగా కుట్రపూరితంగా అబద్ధపు ఆరోపణలు చేయించి వారి వ్యక్తిగత మరియు కృష్ణా మిల్క్ యూనియన్ ప్రతిష్టకు బంగం కలిగే వాఖ్యలతో సదరు వీడియోలో చెప్పించారు.ఇదంత ఎవరో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చేయిస్తున్నట్లు అనుమానంగావున్నది. ఈ విడియోలు, పోస్టింగులతో దుష్ప్రచారాలు చేస్తున్న కొడాలి ప్రమీలగా చెప్పుకొనే మహిళ మరియు వారికి సహకరించిన వ్యక్తులను గురించి విచారించి వారిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని పిర్యాదు ఇచ్చారు.కృష్ణా మిల్క్ యూనియన్ పై మరియు చైర్మన్ చలసానిపై చేస్తున్న ఇటువంటి కుట్రపూరిత చర్యలను కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులు తీవ్రంగా ఖండిస్తున్నామని వివిధ గ్రామాలనుండి వచ్చిన సొసైటీ అధ్యక్షులు పిర్యాదు లో పేర్కొన్నారు.

## పొగ రహిత దార్శనికత వైపు పురోగతిని వివరిస్తూ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నివేదిక

గాంధీనగర్ ఏప్రిల్ 9 మనం న్యూస్: ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్ తన ఆరవ వార్షిక సమగ్ర నివేదికను విడుదల చేసింది. ఇది కంపెనీ వ్యాపార పరివర్తనను, స్థిరత్వ డిస్క్లోజర్ 10వ ఏడాదిని సూచిస్తుంది. భాగస్వాములకు, ఇతర వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించడంలో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నిరంతర పురోగతిని ఈ అధ్యయన పత్రం వివరిస్తుంది. అదే సమయంలో దాని పొగ రహిత ప్రత్యామ్నాయాలు వీలైనంత త్వరగా సిగరెట్లను వాడుక నుంచి లేకుండా చేయాలనే దాని ఉద్దేశ్యాన్ని తదుపరి దశకు తోడ్కొని వెళుతుంది. "మా 2024 ఇంటిగ్రేటెడ్ నివేదిక ఐక్యూవోఎస్, వీవ్, జడ్వైఎన్ వాణిజ్యీకరణ 10వ వార్షికోత్సవాన్ని, ఆధునిక చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార పరివర్తనలలో ఒకదాన్ని సాధించే దిశగా మా ప్రయాణాన్ని గుర్తించే మైలురాయి ఏడాదిని జరుపుకుంటోంది" అని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాసెక్ ఓల్జాక్ అన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషయన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్.



పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఉపాధిలో కాపవరం సచివాలయం వద్ద ఫ్యామిలీ పిజిషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు డాక్టర్ ప్రతాప్ కుమార్ బిపి. షుగర్ ఇతర వ్యాధులున్న వారికి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ బీపీ. షుగర్ వ్యాధిగ్రస్తులు మందులు సక్రమంగా వాడాలని వాటిని అశ్రద్ధ చేస్తే గుండెకి. కిడ్నీకి సంబంధించిన వ్యాధులు బారిన పడతారని తెలియజేశారు. వడదెబ్బ తగలకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు తెలియజేసి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం. సుజ్ఞానమని. ఎం ఎల్ హెచ్ పి యువతేజ. హెల్త్ అసిస్టెంట్ తారకసత్య. డీఈవో సురేష్.అంగన్వాడి కార్యకర్తలు మసేనమ్మ .పద్మ .ఆశా కార్యకర్తలు నాగమణి. సుధ. సుందరమ్మ పాల్గొన్నారు..

## ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినా కూటమి ప్రభుత్వానికి పట్టదా

### వైసీపీ ప్రధాన కార్యదర్శి జై చరిత



పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినా కూటమి ప్రభుత్వానికి పట్టదా అని వైసీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జై చరిత విమర్శించారు.పాలకొల్లు వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ: కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుంది ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయడంపై ఫైర్ అయ్యారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జోగాడా ఉమామహేశ్వరరావు , వీర మల్లికార్జున రావు , మామిడి శెట్టి చిట్టి బాబు , హేమలత , హైమావతి గారు,కుమారి , జ్యోతి , తదితరులు పాల్గొన్నారు..

## లక్ష్మీ నరసింహు ని సన్నిధిలో అమలాపురం ఆర్డీవో



సఖినేటిపల్లి ఏప్రిల్ 9 మనం ప్రతినిధి సఖినేటిపల్లి మండలం , అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని అమలాపురం డివిజనల్ ఆఫీసర్, కొత్త మాధవి బుధవారం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , శ్రీ స్వామి వారి దర్శనానంతరం ,వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భములో దేవస్థానమునకు చెందిన భూముల వివరములు మరియు రైతుల నుండి వసూలు కావలసిన బకాయి వివరములు తెలుసుకొని , బకాయిల వసూలుకై తీసుకొనవలసిన చర్యలపై సమీక్షించియున్నారని ఆలయ అసిస్టెంట్ కమీషనర్వి. సత్యనారాయణ తెలిపారు



## స్మార్ట్ మీటర్లు బిగింపు దుర్మార్గ చర్య.. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ..

# గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి.




పోలవరం, ఏప్రియల్ 09(మనం న్యూస్): కేంద్రప్రభుత్వం పెట్రోలు గ్యాస్ సిలిండర్లపై ధరలు పెంచి, సామాన్యులపై భారం మోపడం దుర్మార్గపు చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ విమర్శించారు. కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని మండలం లోని వింజరం గ్రామ సచివాలయం వద్ద గ్యాస్ సిలిండర్ లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలందరికి ఉచితంగా గ్యాస్ అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాయని విమర్శించారు. ఎల్ పి జి, ఉజ్వల సిలిండర్లపైనా రూ.50 పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపడం ఈ ప్రభుత్వాలకు తగదన్నారు. ఇంటింటికి స్మార్ట్ మీటర్ల బిగింపు చర్యలను ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని అన్నారు. దళిత,గిరిజనులకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ఉందని గుర్తు చేశారు. నాణ్యమైన కరెంట్, ధరలు పెంచకుండా ఇస్తామని, స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకించాలని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి నాయకులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ధరలు పెంచుతూ,ఇంటింటికి స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలను ప్రజలంతా వెతికే వ్యతిరేకించాలని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ మార్చి 17నుంచి 25వరకు స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం సచివాలయం వద్ద దర్నా చేపట్టామన్నారు. వింజరంలో జీసీసీ రేషన్ డిపో భవనం వెంటనే నిర్మించాలని, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, మరమ్మతులకు గురైన మంచినీటి ట్యాంక్ నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. వీధి రోడ్లు, డ్రైనేజీ సమస్యలు కల్పించాలని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు బొరగం భూచందర్రావు, తామ బాలరాజు టి.శాంతి, గోకూరి పాండవులు, ఏ.పోసి రత్నం, డి.సుబ్బాయమ్మ, గోకూరి రామకృష్ణ, ఈ.వెంకటేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను అందించటమే లక్ష్యం



కాట్రేనికోన ఏప్రిల్ 9 మనం న్యూస్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్వ శిక్ష అభియాన్ సిఎమ్ఓ బి వి వి సుబ్రహ్మణ్యం తెలిపారు మండల పరిధిలో పల్లంకుర్రు పంచాయతీ శివారు మొల్లేటి మొగ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడి బాటలో చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతనువివరించారు.ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల నుండు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విశిష్టత,అందుకోసం ప్రభుత్వ చేయబడుతున్న మౌలిక సదుపాయాలు,గుణాత్మక విద్య, ఉపాధ్యాయులు పెరుగుదల మొదలగు వివరములు మరియు చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకు రావటమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను బలోపేతం,ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం విద్యా బోధన చేయాలని నిర్ణయించిందన్నారు అనంతరం బడిబాట ర్యాలీని గ్రామ పుర వీధుల్లో ప్రదర్శన చేశారు,ఈ నెల 21వ తేదీ గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి,బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేయడం,22న ప్రతి ఇంటిని సందర్శించి పాఠశాలకు వచ్చే పిల్లల జాబితాను సిద్ధంచేయనున్నారు.బడీఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించి గ్రామ స్థాయిలో రిజిష్టర్‌లో పేరు నమోదుచేయడం,అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం,బడి బాటపై కరపత్రాలు,బ్యానర్లతో ప్రచారం,బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి,పాఠశాలలో చేర్పించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని సుబ్రహ్మణ్యం తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎమ్ వెంకట రమణ సిఆర్పిలు కోప్పిశెట్టి నాగ భూషణం,మంత్రి ప్రగడ శ్రీనివాస్,పాము రవి కుమార్,గిడ్డిశ్రీనివాస్,ప్రధానోపాధ్యాయుడు ఎమ్ వి ప్రసాద్,గ్రామ పెద్దలు,అంగన్ వాడీ కార్యకర్తలు,ఆశ సిబ్బంది,తల్లి తల్లిదండ్రుల పాల్గొన్నారు

## పోచవరం పంచాయతీకి ట్రాక్టర్ బహుకరణ





తాళ్లపూడి, 9 మార్చి (మనం న్యూస్ )ఠాగూర్ లాబరేటరీస్ నుంచి సామాజిక కార్యక్రమం లో భాగంగా పోచవరం పంచాయతీ కార్యాలయానికి 9 లక్షల రూపాయల విలువైన ట్రక్ తో కూడిన ట్రాక్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా పోచవరం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు కు గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, కార్యదర్శి రామలక్ష్మి, టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. ట్రాక్టర్ ను ప్రారంభించి న ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఠాగూర్ లేబరేటరీస్యా జమాన్యం కు ధన్యవాదములు తెలుపుతూనే, సామాజిక కార్య క్రమాలు నియోజక వర్గం లోని మరి కొన్ని ప్రాంతాల కు కూడా విస్తరింప చేయాలన్నారు. పరిశ్రమలకు ఎన్డీయే ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోందని, పరిశ్రమలు ఉంటే ఆ ప్రాంత అభివృద్ధి కూడా మెరుగ్గా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏ.పి అభివృద్ధి లో వెనుక పడిందన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధుల ను దారి మళ్లించినట్లు ఎన్డీయే చేయదని, ఆ నిధులకు తోడు మరికొన్ని నిధులు తేవడం జరుగుతుందన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా సీసీ రోడ్లు, పుంత రోడ్లు వేస్తున్నామని అన్నారు. ట్రాక్టర్ ని అందించిన ఠాగూర్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఠాగూర్ యాజమాన్యం రమేష్ రాజు, సుబ్రహ్మణ్య రాజు, విజయ్ కుమార్ రాజు, రాజశేఖర్ రెడ్డి, నాయకులు అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, కాకర్ల వెంకటేశ్వరరావు, ఎం.దొరబాబు, పంచాయతి వార్డు మెంబెర్లు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ అధికారిని సిహెచ్ ఇందిరా ఆదేశాలు మేరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆహార పక్షోత్సవాలు.





పోడూరు ఏప్రియల్ 9 మనం న్యూస్ : ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు పోడూరు మండలంలోని గుమ్ములూరు, పోడూరు,జిన్నూరు, సెక్టార్ సూపర్వైజర్లు, ఎం.ఎన్ పద్మావతి, కె మోహనరాణి, జి హేమ తులసి ల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సిహెచ్ ఇందిరా ఆదేశాల మేరకు 70 అంగనవాడి కేంద్రాలలో ఏప్రిల్ 8వ తారీకు నుండి 22వ తారీకు వరకు జరిగే ఏడవ పౌష్టిక ఆహార పక్షోత్సవాలు,ఘనంగా జరపడం జరుగుతుందని సెక్టార్ సూపర్వైజర్లు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు, పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను, వెయ్యి రోజుల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పెరుగుదల పర్యవేక్షణ, గురించిన అవగాహన నిర్వహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,గర్భవతులు, బాలింతలు,పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి రామానాయుడు కృషితో లోవోల్టేజ్ సమస్య పరిస్కారం

### మండల టీడీపీ అధ్యక్షుడు విజయ భాస్కర్



పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి :పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కోడి విజయ భాస్కర్ రావు నేతృత్వం లో సర్పంచ్ కందుల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా వేధిస్తున్న లో వోల్టేజ్ సమస్య కూటమి ప్రభుత్వంలో తీరిందన్నారు. ప్రధానంగా మంత్రి రామానాయుడు కృషి వలన యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి గాని, ఏ పని నైనా చేయాలంటే మంత్రి రామానాయుడుకే సాధ్యమవుతుందన్నారు. అటువంటి నాయకుడు నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం అందరూ అదృష్టంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ డి ఈ సీ హెచ్ రామకృష్ణ, ఏ ఈ ఎల్ శ్రీనివాస్, కందిబోయిన నాగేశ్వరరావు, కోటి రాంబాబు, కందిపోయిన నాగరాజు, కొప్పినీడి శ్రీనివాస్, గేద్దాడ కుటుంబరావు, దొమ్మేటి ఏసుదాసు, డాక్టర్ శివ, పెద్దింటి శ్రీను, తోకల సునీల్, ఆదియ్య మన్నెం బుజ్జి , బోడపాటి వెంకటనారాయణ, కోడి విజయభాస్కర్, రాయి ప్రసాద్, అందికోటి వీరభద్రం, చల్లబోయిన సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం

### పాఠశాల ఉపాధ్యాయులు.






పోడూరు ఏప్రియల్ మనం న్యూస్ : గుమ్మలూరు శివారు కొత్తపేట గ్రామంలో గ్రామ ఉపాధ్యాయులు అందరూ కలసి "మన ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి తల్లితండ్రులను కలసి మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించమని కోరారు. నాణ్యమైన గుణాత్మక విద్య మీ చేరువలో అందిస్తున్నామని దూర ప్రాంతాలకు చిన్నారులను పంపవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే తల్లికి వందనము, ఉచిత యూనిఫామ్, పౌష్టికాహారం, విద్యార్థికి ఒత్తిడి లేని చదువు మన ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని కావున మన పాఠశాలలో పిల్లలను చేర్చమని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం .వి .రాజశేఖర్ మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలనుండి మన గ్రామ పాఠశాలలు వదిలి లక్షలాది మంది విద్యార్థులు లక్షలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలకు వెళ్లారని ఇది విద్యారంగానికి పెను ముప్పు అని, ఈ విధానం ఇలా కొనసాగితే భవిష్యత్తులో గ్రామ పాఠశాలలు కనుమరుగు అవుతాయని, అదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాలు చదువును కొనలేక విద్యకు దూరం అయ్యే పెను ప్రమాదం పొంచి ఉందని కావున తల్లితండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలకు చేయూత ఇవ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లితండ్రులు ఆకర్షితులై కొంతమంది వారి బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రమాదేవి, డి . క్షేమమూర్తి, డి . మాధవి, యస్. కుమార్ రాజా, వి . రజని, ఎం. శ్రీనివాసరావు, ఎంపీ. రావు, విద్యాకమిటి చైర్మన్ పైడి నరేష్, వైస్ చైర్మన్ జి . శాంతిలత, తల్లితండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రక్కిలంక మావుళ్ళమ్మ ఆలయ అభివృద్ధికి 50 వేలు విరాళం





తాళ్లపూడి, 9 మార్చి (మనం న్యూస్ )తాళ్లపూడి మండలం ప్రక్కిలంక మావుళ్ళమ్మ ఆలయ అభివృద్ధికి భీమవరం గ్రామనికి చెందిన కృష్ణారెడ్డి దంపతులు భారీ విరాళం అందించారు గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం గత సంవత్సర కాలం గా ఒక్కొక్కటిగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి మరింత అభివృద్ధి నిమిత్తం భీమవరం వాస్తవ్యులు బేతిరెడ్డి.మురళీ కృష్ణారెడ్డి శ్రీమతి మాధవి దంపతులు ముందుకు వచ్చి తమ కుమారుడు బేతిరెడ్డి.పవన్ కుమార్ రెడ్డి శ్రీమతి శిరీష అల్లుడు ద్వారంపూడి మణిశేఖర్ రెడ్డి శ్రీమతి అరుణ మనవరాలు సహస్ర పేరున 50000/- యాభైవేలు రూపాయల భారీ విరాళం అందచేశారు. ప్రక్కిలంక గ్రామ వాస్తవ్యుడు ముంగండ వీరరాఘవ ద్వారా ఈ విరాళం ఇవ్వడం తొంపాటు మనసారా కోరితే కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి మావుళ్ళమ్మ ఆలయం మరింత గా అభివృద్ధి చెందాలని కోరారు. కృష్ణారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

మనం

గురువారం 10 - 04 - 2025

# వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి పునః ప్రతిష్ట మహోత్సవాలు



- శివ శ్రీ గెంటేల వెంకటరమణ వసంత లక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రతిష్టా మహోత్సవాలు
- ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను,
- గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి
- మంగళవారం రాత్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు నెట్టెం రఘురాం









జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలోని వెండి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పున ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం ఉదయం అత్యంత వైభవంగా వేద పండితులు నిర్వహించారు. గత మూడు రోజులుగా త్రైహానిక దీక్షగా జరుగుతున్న పునః ప్రతిష్ట మహోత్సవాలలో బుధవారం ఉదయం8 గంటల 59 నిమిషాలకు బలుసుపాడు గురుద్దాం వ్యవస్థాపకులు శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంత లక్ష్మి దంపతుల చేతుల మీదగా పునప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు అత్తలూరి వెంకటేశ్వరరావు కొండూరు నాగేశ్వరరావు సూరే రాము ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోబ్రహ్మశ్రీ జొన్న పట్ల కిషోర్ శర్మ ఇటువంటి వెంకటరమణ శర్మ సత్యనారాయణ శర్మ యాగ్నిక పర్యవేక్షణలో బుధవారం తొలుత గణపతి పూజ, పుణ్యాహావాచన ,గోపూజ ,మూలమంత్ర సహిత రక్ష హోమములు , బీజాన్యాసం, రత్నాది న్యాసం, ధాతున్యాసం పీఠ పూజ బింబస్థాపన కళాన్యాసం దృష్టి దేను దర్శనం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. వైదిక సలహాదారు తెలిదేవరపల్లి భరద్వాజ శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పరంకుశం రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పునః ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి పున ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం అనుగ్రహభాషణ చేశారు.పునః ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగాజగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, తదితర ప్రముఖులు ఆధ్యాత్మిక సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో భక్తులు పున ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎస్సైలు రాజు వెంకటేశ్వరరావులు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేశారు.మంగళవారం రాత్రి కుటుంబ సమేతంగా అమ్మవారిని ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు నెట్టెం రఘురాం వెండి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పునప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు అత్తలూరి వెంకటేశ్వరరావు కొండూరు నాగేశ్వరరావు తదితర సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.పున ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తజనం భారీ అన్న సమారాధన వెండి మహాలక్ష్మి అమ్మవారి పునః ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం అమ్మవారిని దర్శించుకుని సేవించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధనను నిర్వహించారు

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు





రావులపాలెం ఏప్రిల్ 09 మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సత్యానందరావు కార్యకర్తలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికారత సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పార్టీ శ్రేణుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలనుసమన్వయంతో పని చేసి విజయవంతం చేద్దాం

### ట్రైనీ ఎస్పీ మనీషా రెడ్డి



జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మనం న్యూస్ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు వల్మీకొద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల ను సమన్వయంతో పనిచేసే విజయవంతం చేద్దామని ట్రైన్ ఎస్పి మనీషా రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం తిరుమలగిరి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 11 నుండి 16. స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.దానిలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా బ్రహ్మోత్సవములు విజయవంతంగా పూర్తి చేయుటకు నందిగామ ఆర్డిఓ ఆదేశం ప్రకారం బుధవారం సమీక్షా సమావేశం తిరుమలగిరి ఆలయం వద్ద ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్ పి మనీషా రెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి స్వామి వారి బ్రహ్మోత్సవములు విజవంతం చేయటానికి సమన్వయంతో ప్రతి ఒక శాఖ పని చేయాలి అన్నారు.. భక్తులుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు..జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో గ్రామంలో పూర్తి స్థాయి లో మద్య నిషేధం కోసం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. స్వామి వారి వేడుకలకు ప్రతి ఒకరు సహకరించాలని, ఎవరైనా ఇబ్బందిలు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట తాసిల్దార్ మనోహర్, మండల అభివృద్ధి అధికారి నితిన్ , చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్రభరద్వాజ్ , ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఏం కే.టి. ఎన్ వరప్రసాద్ , అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు మాజీ చైర్మన్ దరిసె విజయనరసింహరావు, దేవాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ అప్పాజీని పరామర్శించిన ఎంపి హరీష్ మాధుర్



అమలాపురం : ఏప్రిల్ 9 మనం ప్రతినిధి మాతృ వియోగంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు ఇందుపల్లి సర్పంచ్ చోల్లంగి శివాలిని అప్పాజీ ,చోలంగి సోమేశ్వర రెడ్డి, చొల్లంగి సత్యనారాయణలను అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి బుధవారం పరామర్శించారు.అప్పాజీ, సోమేశ్వరరెడ్డి మాతృమూర్తి యోగిని గారూ ఇటీవల ఆకస్మికంగా మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపి హరీష్ మాధుర్, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి పురుషోత్తంలు ఇందుపల్లి గరువులోని అప్పాజీ నివాసంలో దివంగత యోగిని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్కులు మల్లుల పోలయ్య, మల్లుల మల్లుల రామకృష్ణ,నారాయణమూర్తి, కుడుపూడి శాంతిభూషణ్,మోటూరి బాలరాజు, కుడుపూడి ఏడుకొండలు, కుడుపూడి విఘ్నేశ్వరరావు,దొమ్మేటి సత్యనారాయణ,కడిమి సత్యనారాయణ,ఉప్పు గోవిందు,కుడుపూడి మోహన్,చొల్లంగి సత్యప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



తాపేశ్వరం, ఏప్రిల్ 9,మనం న్యూస్దేశవ్యాప్తంగా నిర్వహించిన 2024-2025 విద్యా సంవత్సరం యూనిఫైడ్ కౌన్సిల్ సంస్థ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ పోటీ పరిక్షలలో స్థానిక తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి 6 మంది విద్యార్థులు బంగారు పతకాలతో పాటు 27 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మొత్తం 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 6 మంది రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలను సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.అంతే కాకుండా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 1000 లోపు 300,381,484,573,588,610 మరియు 759 వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు..6వ తరగతి నుండి తమ పిల్లలకు ఇస్తున్న ఐ ఐ టి ఫౌండేషన్ ప్రోగ్రాం వలనే తమ విద్యార్థులు అందరూ ముందంజలో ఉన్నారని రీజనల్ ఇంఛార్జి నరేష్ అన్నారు.ఘనత సాధించిన విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ రాఘవరెడ్డి మరియు సీ ఇంఛార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఆహార పదార్థాలు నాణ్యత పరిశీలించి న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కిరణ్



అమలాపురం/ అల్లవరం ఏప్రిల్ 9 బీ మనం ప్రతినిధి ఆరోగ్య వంత మైన సమాజ స్థాపనకు అంగన్వాడి కేంద్రాలు పునాదులుగా నిల వాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ అన్నారు బుధవారం అమలాపురం అల్లవరం మండలాలలో మూడు అంగన్వాడీ కేంద్రాలు ఒక ప్రాథమిక ఒక ఉన్నత పాఠశాల ఒక చౌక ధరల దుకాణాల నిర్వహణ తీరుపై తనిఖీలు నిర్వహించారు కామనగరువు అంగ న్వాడీ కేంద్రం నిర్వహణ తీరు అద్వానంగా ఉందని ఇన్చార్జి లేరని కేంద్రం తాళాలు పక్కింటి వారికి ఇచ్చి వెళ్లడంతో అక్కడ నిత్యవసర వస్తువులు పూర్తిగా పాడై పోయాయని సభ్యులు కృష్ణ కిరణ్ ఆక్షేపించారు. అంగ న్వాడీ నిర్వహణ తీరును పూర్తిగా మెరుగుపర చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు అల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన బియ్యం లెక్కలకు పొంతనలేదని, మెనూ పూర్తిగా పాటించడం లేదని పిల్లలకు సరిపడా ఆహార పదార్థాలు తయారు చేయలేదని పరిస్థితి తీవ్రంగా ఉన్నదని ఆయన గుర్తించారు దీనిపై సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లవరం కే పెదపూడి గ్రామాలలోని చౌక ధర దుకాణాలను ఆయన తనిఖీ చేశారు రెండు చోట్ల నిర్వహణ తీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు మిగిలిన చోట్ల కేంద్రాల నిర్వహణ తీరు లో చిన్న చిన్న రిమార్కులను గుర్తించి సరిదిద్దాలని ఆదేశించడం జరిగింద న్నారు గ్రామాల్లో ప్రాథ మిక ఆరోగ్య సంరక్షణను సంపూర్ణంగా అందించే దిశగా అంగన్వాడీ కేంద్రా లు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థలో అంగన్వాడీలు ఒక భాగమన్నారు. మెనూ ప్రకారం ఏ రోజుకు ఆ రోజు తాజాగా పోషకా హార పదార్థాలను వండి వడ్డించాలన్నారు అంగన్వాడీ కేంద్రాల ద్వా రా పిల్లలకు, గర్భవతుల కు పోషకా హారం, ఆరోగ్య సేవలు, టీకాలు సకాలం లో అందించా లన్నారు పూర్వపు ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు, టీకాల తో పాటుగా పిల్లలకు, గర్భవతులకు పోషకా హారం అందించి ఆరోగ్య కర సమాజ స్థాపనకు పాటుపడాలన్నారు దేశ అభివృద్ధి సూచికలలో ఆరోగ్య పోషణ అనేది ఒక ముఖ్యమైన అంశంగా ఉందన్నారు. పిల్లల అభ్యా సన సామర్థ్యాన్ని ఎప్పటి కప్పుడు పరిశీలించాల న్నారు చిన్నారులందరికీ బాలామృ తంతో పాటు మంచి పౌష్టికా హారం అందజేసి వారి ఎదుగు దలకు ఎత్తు బరువులను ఎప్పటికప్పుడు గమని స్తుండాలని సూచించారు. రోజువారీగా మెనూ చాట్ లను ప్రదర్శించాలని ఆదేశించారు అదేవిధంగా పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజన ఏర్పా ట్లను ఆయన పరిశీలించి భోజనాన్ని ఆరగించి రుచి నాణ్యతను పరిశీలించారు చౌక ధరల దుకాణం లో స్టాక్ పాయింట్ బ్యా లెన్స్ షీట్లను ఆయన పరిశీలించారు ప్రస్తుతం అందజేస్తున్న అనుబంధ ఆహారంతో పాటుగా సొంత భవనాల్లో నడిచే అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రీషన్ పెరటి తోటలు పెంపకంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు పండించిన ఉత్పత్తుల రక్తహీనతతో బాధపడు తున్న వారికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ప్రతీ కేంద్రంలో ఆహ్లాదకరంగా, ఆరోగ్య వంతమైన వాతావర ణాన్ని నెలకొల్పాలన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ అడపా ఉదయభాస్కర్ జిల్లా మేనేజర్ పౌరసర ఫరాల శాఖ బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## మన బడికి పోదాం



- పిల్లలను బడికి పంపి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలి. ఆకుల రామకృష్ణ తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి.
- గోపాలపురంలో నిర్వహించిన మన బడికి పోదాం కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి.




రావులపాలెం ఏప్రిల్ 09 మనం న్యూస్. పిల్లల్ని బడికి పంపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని సీనియర్ రాజకీయ నేత, తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మన బడికి పోదాం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ గ్రామాల్లో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది బాటలు వేయాలని పిల్లల తల్లీ తండ్రులను ఆయన కోరారు గురువు లైనటువంటి ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాబోధన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యా మిత్ర డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాలతో ఏవిధమైన ఫీజులు లేని మన బడికి పోదాం ఉన్నతమైన స్థాయిలో నిలబడదాం స్కూల్లో విద్యార్థులకు పరిశు భ్రతమైన త్రాగునీరు రోజు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వబడి కన్నతల్లిబడి నిర్వహణతో ప్రతీ విద్యార్థికి తల్లీకి వందనంతో మూడు జతల యూనిఫామ్ ప్రభుత్వాలు చేయూత నిస్తున్నాయని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంఘాల సేవలు అభినందనీయం







కొత్తపేట ఏప్రిల్ 09 మనం న్యూస్. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి ప్రముఖ పాత్ర పోషించే జర్నలిస్టులు సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. కొత్తపేట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులంతా కలిసి ప్రజలకు ఉపయోగపడే వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు, గుండె, దంత, కంటి పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజమండ్రి కి చెందిన నారాయణరెడ్డి పివిఆర్ మల్టీస్పెషల్టి మండపేట .శ్రీ భాను తేజస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిస్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, శ్రీరమా దంత వైద్యశాల, భాస్కర హాస్పిటల్, అమృత చర్మవ్యాధుల హాస్పటల్ వైద్యులు, సిబ్బంది ఉచిత సేవలందించారు. అనంతరం కొత్తపేట ఆర్డిఓ పి. శ్రీకర్ వైద్యులను దుస్సాలువా మెమొంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పాలూరి జయప్రకాశ్ నారాయణ, డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, సర్పంచ్ భూసి జయలక్ష్మి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు నంబూరి వీర వెంకటరెడ్డియ్య ,ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు, కార్యదర్శి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.